కేఎస్ఎం సొసైటీ సేవా కార్యక్రమాలు ప్రశంసనీయం

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
- ఉచిత సున్తీ వైద్య శిబిరం ప్రారంభం



సున్తీ వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: కేఎస్ఎం (ఖాశిం సాహెబ్ మెమోరియల్) ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పేద ముస్లిం పిల్లలకు ఉచిత సున్తీ, సేవాహిత కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. స్థానిక ఎన్జీవో హోం ప్రాంగణంలో శుక్రవారం కేఎస్ఎం ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో పేద ముస్లిం పిల్లలకు ఏర్పాటు చేసిన ఉచిత సున్తీ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ కేఎస్ఎం ఆధ్వర్యంలో మరిన్ని సేవా హిత కార్యక్రమాలను చేపట్టాలని ఆకాంక్షించారు. పేద ముస్లింలు ఉచిత సున్తీ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ముస్లిం సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. మున్సిపల్ చైర్మన్ గఫార్ మాట్లాడుతూ 16 ఏళ్ల నుంచి కేఎస్ఎం సొసైటీ ఆధ్వర్యంలో సున్తీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉచితంగా సున్తీతో పాటు, ప్రతి పిల్లవాడికి రూ. 5 వేల విలువ చేసే పౌష్టికాహార కిట్‌ను అందచేస్తున్నట్లు తెలిపారు. సుమారు 100 మందికి సున్తీ జరిగినట్లు వెల్లడించారు. ఏపీ ఎంసీ సభ్యులు డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ సృజనా, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సయ్యద్ అబ్దుల్ కలాం, కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, ఎంపీడీఓ జేవీబీ మల్లికార్జునరావు, విశ్రాంత హెచ్ఎం బి. పద్మావతి, ఎంపీపీ ప్రకాశం, జెడ్పీటీసీలు కస్తూరి రెడ్డి, ఒకేరెడ్డి, డాక్టర్ గులాం రసూల్, సీపీఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ యాసీన్, వైస్ చైర్మన్ మాణిక్యరావు, కౌన్సిలర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, సయ్యద్ రిజ్వాన ఖాలక్, షఫీ ఆజాద్, దాసరి మురళి, శ్రీ రాం సతీష్, దేవరాజ్, పి. అరుణోదర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఎస్‌కే షరీఫ్, జానీ సయ్యద్ రసూల్, మీరావలి, పండ్ల ఖాదర్, మస్తాన్‌వలి, కరీమున్నిసా, నాగూర్‌బీ, భారతి, నాగూర్ వలి, డివిజన్ ఖాజీ ఇర్ఫాన్, థెరిస్సా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు

కనిగిరి రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరాజిల్లుతున్నాయని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పీసీపల్లి మండలంలోని మురగమ్మి సచివాలయం పరిధిలోని మురిగిమ్మి, మార్లెళ్ల, జంగాల వారిపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. తొలుత సర్పంచ్ పరిమి వెంకట్రావ్, వైస్ ఎంపీపీ చెరుకూరి సతీష్ చౌదరి, ఉప సర్పంచ్ శ్రీలక్ష్మీ, మాజీ ఎంపీపీ బత్తుల అంజయ్య, మాజీ సర్పంచ్ యానాది, కుక్కపల్లి నాగేశ్వరరావు, పరిమి మాలకొండయ్య, బండారు అశోక్ బాబు, బండారు అభిమన్యు, కంది మళ్ల నర్సింహా చీమల బ్రహ్మారెడ్డి, లెక్కల మాల్యాద్రి, మణికంఠారెడ్డి, వళ్యం మాల్యాద్రి, నల్ల గంగుల శ్రీను గోరు వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి లెక్కల చిన్నపురెడ్డి ఎమ్మెల్యే బుర్రాకు స్వాగతం పలికి, ఘనంగా సన్మానించారు. ఎంపీపీ అత్యాల జషన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం రెడ్డి, కన్వీనర్లు జి. బొర్రారెడ్డి, శీలం సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ పాలు జయరాంరెడ్డి, ఓకేరెడ్డి, ఓంకార్‌రెడ్డి, ఆదిరెడ్డి, మొత్కురు నరేంద్రా, మాల్యాద్రి, పరుచూరి రమేష్, డబ్బుకొట్టు మహేష్, నాగేశ్వ రావు, వై. మోహన్‌రెడ్డి, ఏరువ నర్సింహా, మచ్చా మాలకొండయ్య, మేకల మాల్యాద్రి, రాములు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లు

పీసీపల్లి,(కనిగిరి రూరల్): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. పీసీపల్లి మండలంలోని మురగమ్మిలో నూతనంగా రూ. 40లక్షలతో నిర్మించిన సచివాలయాల భవనాన్ని, రూ. 21.80 లక్షలతో నిర్మించిన ఆర్‌బీకే భవనాన్ని శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ నల్లగంగుల సుబ్బరత్తమ్మ, ఎంపీటీసీ సతీష్ చౌదరి, పీ అత్యాల జషన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతంరెడ్డి, పోలు జయరాంరెడ్డి, బ్రహ్మారెడ్డి, బత్తుల అంజయ్య, జి. బొర్రారెడ్డి, ఓకేరెడ్డి, శీలం సుదర్శన్, పరిమి వెంకట్రావ్, వై. మోహన్‌రెడ్డి, నల్లగంగుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యం

- వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు
- టంగుటూరులో జగనన్న కాలనీ లబ్ధిదారులకు అవగాహన సదస్సు



మాట్లాడుతున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: పేదల సొంతింటి కల సాకారమే లక్ష్యంగా జగనన్న ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కలిస్తోందని వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అన్ని శాఖల అధికారులతో కలిసి నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు అంశంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. జగన్నన్న కాలనీల్లో ఇంటి స్థలం పొంది, నిర్మాణం ప్రారంభించని, ప్రారంభించి మధ్యలో నిలిపేసిన వారితో మాట్లాడి సమస్యలు తెలుకున్నారు. వరికూటి మాట్లాడుతూ.. టీడీపీ హయాంలో పేదల ఇళ్ల గురించి పట్టించుకోలేదని, జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ఇళ్లు అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ స్థలం ఇచ్చి సొంతింటి కలను నెరవేర్చారన్నారు. జగనన్న ఇచ్చిన ఇళ్లు మీరు మీ పిల్లలకు ఇచ్చే ఆస్తి అని, జగనన్న ముందు చూపుతో రూ.10 లక్షల విలువ చేసే ఆస్తిని సమకూర్చి పెట్టారని, ఇంతలా పేదల అభ్యున్నతికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి దేశంలో ఎవరూ లేరన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి స్థలం పొందిన వారు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, హౌసింగ్ ఈఈ పెరుగు ప్రసాద్, పీఆర్ డీఈ రవిబాబు, మండల ప్రత్యేకాధికారి నారదముని, తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీఓ రత్నజ్యోతి, హౌసింగ్ ఏఈ రియాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సుబ్బారాబు, ఏపీఓ సుభాషిణి, ఏపీఎం హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో నూరు శాతం గృహ నిర్మాణాలు

- అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలు పూర్తి చేయాలి
- జేసీ కె.శ్రీనివాసులు



జగనన్న కాలనీలో మాట్లాడుతున్న జేసీ శ్రీనివాసులు

సింగరాయకొండ: జగనన్న కాలనీల్లో నూరు శాతం గృహ నిర్మాణాలు పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి లక్ష్యాలు పూర్తి చేయాలని జేసీ డాక్టర్ కె.శ్రీనివాసులు ఆదేశించారు. మండలంలోని సోమరాజుపల్లి పంచాయతీ పకీరుపాలెం వద్ద జగనన్న లేఔట్‌లో శుక్రవారం హౌసింగ్ డే కార్యక్రమంలో పాల్గొన్నారు. జేసీ శ్రీనివాసులు మాట్లాడుతూ.. పకీరుపాలెం లేఔట్‌లో 1,397 ప్లాట్లు ఉండగా 731 ప్లాట్లలో గృహ నిర్మాణాలకు నిధులు మంజూరయ్యాయన్నారు. వాటిలో 11 శాతం గృహాలు మాత్రమే పూర్తికావడంపై స్థానిక అధికారులు, లబ్ధిదారులను ప్రశ్నించారు. గృహ నిర్మాణాలు పూర్తి చేయించడంలో అధికారులు అశ్రద్ధ వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు త్వరగా ఇల్లు కట్టుకునేలా కృషి చేయాలని సూచించారు. మండల ప్రత్యేకాధికారి, మత్స్యశాఖ జేడీ చంద్రశేఖరరెడ్డి, హౌసింగ్ పీడీ పేరయ్య, తహసీల్దార్ సీహెచ్ ఉష, హౌసింగ్ డీఈ జయరావు, ఏఈ నాగరాజు, ఏపీఎం డి.జయరాజ్, ఈఓఆర్డీ వెంకటేశ్వర్లు, సర్వేయర్ సాయి, వీఆర్ఓ తిరుమల, గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కానీయొద్దు

ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని జేసీ ఆదేశించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. సిబ్బందితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. తహసీల్దార్ ఉష, ఏఎస్ఓ సుబ్రహ్మణ్యం, డీటీ సుజాత తదితరులు ఉన్నారు.

హెచ్ఎంని వేధిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోండి

కందుకూరు: బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని కుంభా ద్వారకారాణిపై అనుచిత వ్యాఖ్యలు చేసి, మానసికంగా వేధిస్తున్న అన్నలూరి వెంకటేశ్వరరావు అలియాస్ ఏవీరావును వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ బీటీఏ నాయకులు శుక్రవారం డీఎస్పీ ఎ. రామచంద్రకు వినతి పత్రం అందజేశారు. ఏవీరావుపై నిబంధనల మేరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేయాలని, బహుజన ఉద్యోగులపై జరుగుతున్న మానసిక దాడులను తీవ్రంగా ఖండిస్తూ పోరాడతామన్నారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి కళ్లగుంట మోహన్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కట్టా రమేష్, కార్యదర్శి సంగా మహేంద్ర, కందుకూరు డివిజన్ కన్వీనర్ షేక్ అబ్దుల్లా, మండూరి రమణయ్య, యలమంద, చొప్పర కొండలరావు, బెజవాడ కొండయ్య, పేరం సత్యం పాల్గొన్నారు.

మహిళపై దాడి

వెలిగండ్ల: మండలంలోని జంగంనరసాయపల్లికి చెందిన దోగిపర్తి ఖాసింబి అనే మహిళపై అదే గ్రామానికి చెందిన కటుకూరి చిన ఖాశిం అనే వ్యక్తి పదునైన ఆయుధంతో దాడి చేసిన సంఘటన శుక్రవారం జరిగింది. దోగిపర్తి ఖాసింబి గడ్డికోసం పొలాలకు వెళ్లగా ఆ విషయం తెలుసుకున్న కటుకూరి చిన ఖాశిం ఆమెను వెతుక్కుంటూ వెళ్లి ఆయుధంతో ఛాతీ పైభాగంపై దాడి చేసి పరారయ్యాడు. గాయపడిన ఖాసింబిని 108 వాహనంలో చికిత్స నిమిత్తం కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు జంగం నరసాయపల్లి గ్రామానికి వెళ్లి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

బుక్ డిపాజిట్ సెంటర్ ప్రారంభం

టంగుటూరు: జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆర్.వెంకట సుశీల ఆధ్వర్యంలో మండలంలోని ఆలకూరపాడు గ్రామంలో శుక్రవారం బుక్ డిపాజిట్ సెంటర్ ప్రారంభించారు. ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి హాజరయ్యారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందించేందుకు బుక్ డిపాజిట్ సెంటర్ ఉపయోగపడుతుందన్నారు. అదే విధంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. అలాగే దినపత్రికలు కూడా ఉంటాయన్నారు. గ్రంథాలయం అభివృద్ధికి గ్రామ పెద్దలు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో విరసం నేత కళ్యాణరావు, బుక్ డిపాజిట్ సెంటర్ జిల్లా అధ్యక్షుడు కోటయ్య, ఎంపీటీసీ బుర్ల అనూష, బుక్ డిపాజిట్ సెంటర్ నిర్వాహకుడు పసుమర్తి శ్రీరాములు, లంకతోటి సుబ్బారావు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు లింగారెడ్డి సురేంద్రరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

మైనర్లకు బైక్‌లు ఇస్తే కఠిన చర్యలు

పీసీపల్లి: మైనర్లకు ద్విచక్రవాహనాలిస్తే తల్లిదండ్రులకు శిక్ష తప్పదని ఎస్సై నాగేశ్వరరావు హెచ్చరించారు. శుక్రవారం ఆలవేలపాడు సమీపంలో ద్విచక్రవాహనాన్ని నడుపుతున్న మైనర్లను గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. సరైన వయస్సు రాకుండా వారికి ద్విచక్రవాహనాలప్పగిస్తే ప్రజల ప్రాణాలకే కాకుండా పిల్లల ప్రాణాలు కూడా కోల్పోవాల్సి వస్తుందన్నారు. బైక్ నడపడంలో మైనర్లకు సరైన అవగాహన ఉండదన్నారు.

వాహనాల్లో ప్రయాణికుల పరిమితి మించితే చర్యలు

టంగుటూరు: ఆటోవాలాలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కేసులు నమోదు చేస్తామని ఎస్సై ఖాదర్‌బాషా హెచ్చరించారు. శుక్రవారం టంగుటూరులో వాహనాలను తనిఖీ చేశారు. 5 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. సరైన పత్రాలు, హెల్మెట్ లేని 40 మంది వాహనదారులకు రూ.4300 జరిమానా విధించారు. ఆటో డ్రైవర్లకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

పామూరు: ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యంచేస్తే సహించేది లేదని సీపీఎం పశ్చిమ ప్రకాశం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. పామూరులో చెరువు తొట్టి ప్రాంతంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. వేసవి అలవెన్స్ ఇవ్వాలన్నారు. సీపీఎం మండల కార్యదర్శి కొమ్ములపాటి మాల్యాద్రి, వై.వీరనారాయణ పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మర్రిపూడి: స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు గురిజాల యేబు శుక్రవారం తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 3 గంటల వరకు నిర్వహిస్తున్న ఈ శిబిరంలో జనరల్ సర్జన్, పీడీ సీసీబీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య రోగులను పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.

అభివృద్ధి పనుల్లో ప్రగతి సాధించాలి

వెలిగండ్ల: మండలంలో వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ప్రగతి సాధించాలని మండల ప్రత్యేకాధికారి అర్జున్ నాయక్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ టి. సుకుమార్ అధ్యక్షతన మండల ప్రత్యేకాధికారి అర్జున్ నాయక్ సమీక్ష నిర్వహించారు. పాఠశాలలు పునఃప్రారంభం నాటికి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఎంఈఓ దాసుప్రసాద్, ఎస్ఎస్ఏ ఏఈ బాలకృష్ణకు సూచించారు. హౌసింగ్ ఏఈ మరియబాబు, ఆరోగ్య సిబ్బంది కోటిలింగం, కస్తూర్బా ప్రత్యేకాధికారిణి కొండమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పార్వతి, పీఆర్ఏఈ బ్రహ్మయ్య పాల్గొన్నారు.

లోకోస్ యాప్ శిక్షణ ప్రారంభం

సీఎస్‌పురం (పీసీపల్లి): పొదుపు సంఘాల ఆర్థిక లావాదేవీల్లో పారదర్శకత పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన లోకోస్ యాప్ పై వీఓఏలకు శిక్షణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. పొదుపు సంఘాల ఆర్థిక లావాదేవీల పారదర్శకత పెంపొందించేందుకు యాప్ రూపొందించినట్లు ఏపీఎం గంటా విద్యాసాగర్ తెలిపారు. వీఓ మాస్టర్ ట్రైనర్స్ ఎం. సుకన్య, ఎస్.కె. యాస్మిన్.. వీఓఏలకు శిక్షణ ఇచ్చారు. సీసీలు ఐ. మస్తాన్ రెడ్డి, టి. కాశయ్య, ఎంవీ నారాయణమ్మ పాల్గొన్నారు.

నిర్మాణాలు వేగవంతం చేయాలి

హనుమంతునిపాడు: జగనన్న కాలనీలో పక్కా ఇళ్ల నిర్మాణ పనులు వేగ వంతంగా చేయించాలని ఎంపీడీఓ జీవీ క్రిష్టారావు అన్నారు. శుక్రవారం కూటాగుండ్లలో జగనన్న కాలనీలో పక్కా ఇళ్ల నిర్మాణాలు తనిఖీ చేశారు. హౌసింగ్ ఏఈ కొండయ్య, కార్యదర్శి రామ్‌నాయక్, వీఆర్వో పురుషోత్తం, ఏఈ కొండయ్య పాల్గొన్నారు.

సాంస్కృతిక రంగంలో రాణించాలి

పామూరు: విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక రంగాలు, క్రీడల్లో రాణించాలని సీఐ కాటూరి శ్రీనివాసరావు, ఎస్సై కె.సురేష్ యాదవ్ అన్నారు. మండల కేంద్రమైన పామూరు సీఎస్‌పురం రోడ్డులో ప్రముఖ డ్యాన్స్‌మాస్టర్ బొప్పూరి రాజేష్ నూతనంగా ఏర్పాటుచే సిన దీపిక డ్యాన్స్ అకాడమీ స్కూల్‌ను శుక్రవారం ప్రారంభించారు. బి. ఝాన్సీ, షేక్.నాయబ్‌రసూల్, వేల్పుల నారాయణ పాల్గొన్నారు.

మోస్తరు వర్షం

పామూరు: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం మోస్తరు వర్షం కురిసింది. చల్లబడిన వాతావరణంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

కనిగిరి రూరల్: జోరుగాలితో కూడిన వర్షం కురవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. రాత్రి వరకు వర్షపు జల్లులు కురుస్తుండటంతో శివారు ప్రాంతాల్లోని మట్టి రోడ్లు చిత్తడిగా మారాయి.